నేడు ఎమ్మెల్యే పర్యటన

చిలిపిచెడ్, జనవరి 27: చిలిపిచెడ్ రైతువేదిక (శీలాంపల్లి)లో కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మంగళవారం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ ముసాద్దిక్ తెలిపారు. 45 చెక్కులను చిలిపిచెడ్ రైతు వేదికలో ఎమ్మెల్యే పంపిణీ చేస్తారన్నారు.

దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో గీత ప్రతిభ

బహుమతులు స్వీకరిస్తున్న విద్యార్థులు

మెదక్ రూరల్, జనవరి 27: పాండిచ్చేరిలో ఈ నెల 21 నుంచి 25 వరకు జరిగిన దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో మెదక్ మండలం మంబోజిపల్లి గీత పాఠశాల విద్యార్థినులు యుమ్న, హరిణి బయో ప్లాస్టిక్ ప్రాజెక్టుకు ఐదో స్థానం పొందారు. అంజనశ్రీ మానుష పుడ్ అడల్టేషన్ డిటెక్టర్ ప్రాజెక్టుకు స్పెషల్ జ్యూరీ అవార్డును కైవసం చేసుకున్నారు. ఈ అవార్డ్‌ను పాండిచ్చేరీ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ అందజేశారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

■ ప్రజావాణిలో 82 దరఖాస్తులు ■ అదనపు కలెక్టర్ నగేశ్

దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ నగేశ్

మెదక్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): ప్రజావాణిలో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేశ్ తెలిపారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి నుంచి 82 దరఖాస్తులు తీసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేశామని, ఆ ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో భుజంగరావు, డీఆర్డీవో శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి దివ్యాంగ పరికరాల శిబిరాలు

మెదక్ రూరల్, జనవరి 27: అలింకో సంస్థ ద్వారా జిల్లాలో ఈ నెల 29 నుంచి 31 వరకు సహాయక పరికరాలు, ఉపకరణాల పంపిణీ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి హైమవతి ప్రకటనలో తెలిపారు. 29న మెదక్‌లోని టీఎన్జీవో భవనంలో మెదక్, హవేళీఘనపూర్, పాపన్నపేట, టేక్మాల్, పెద్దశంరంపేట, అల్లాదుర్గం, రేగోడ్ మండలాలు, 30న రామయంపేటలోని రైతు వేదికలో రామయంపేట, నిజాంపేట, చేగుంట, వెల్దుర్తి, చిన్నశంకరంపేట, మాసాయిపేట, నార్సింగ్ మండలాలు, 31న నర్సాపూర్, రైతు వేదికలో నర్సాపూర్, తూప్రాన్, మనోహరాబాద్, శివ్వంపేట, కౌడిపల్లి, చిలిప్‌చెడ్, కొల్చారం మండలాల వారు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, వైకల్యం కనిపించేలా పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, యూడీఐడీ గుర్తింపుకార్డు, మీసేవ కాపీ తీసుకునిరావాలన్నారు.

బీటీ రోడ్లకు రూ.15 కోట్లు మంజూరు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 27: మెదక్ నియోజకవర్గంలోని బీటీ రోడ్ల మరమ్మతులకు రూ.15.10 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే రోహిత్‌రావు ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలో 30.72 కి.మీ రోడ్లకు మోక్షం లభించిందని పేర్కొన్నారు. మెదక్‌లోని నవాబుపేట వీధి నుంచి మగ్దుంపూర్ బీటీ రోడ్డుకు రూ.1.72 లక్షలు, పాపన్నపేట మండలం నాగ్సన్‌పల్లి నుంచి కోడపాక వరకు రూ.1.96 లక్షలు, రామాయంపేట పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఆరేపల్లి మీదుగా లక్ష్మాపూర్, కాట్రీయాల్, దంతేపల్లి బీటీ రోడ్డుకు రూ.4.24 లక్షలు, చిన్న శంకరంపేట మండల కేంద్రం జడ్పీ రోడ్డు నుంచి మిర్జాపల్లి తండా రోడ్డుకు రూ.50 లక్షలు, చందంపేట నుంచి రుద్రారం వరకు బీటీ రోడ్డుకు రూ.80 లక్షలు, హవేళీఘనపూర్ మండలం పీడ్బ్ల్యూడీ రోడ్డు నుంచి పోల్కంపేట మీదుగా బూర్గుపల్లి వరకు రూ.5.8 లక్షలు, నిజాంపేట మండల కేంద్రం నుంచి చల్మెడ వరకు బీటీ రోడ్డు పనులకు రూ.80 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

విద్య నేర్పిన బడిని మరువద్దు



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న వైద్యశాస్త్రవేత్త మన్నె ఉపేందర్

పాపన్నపేట, జనవరి 27: విద్య నేర్పిన బడిని మరువద్దని వైద్యశాస్త్రవేత్త మన్నె ఉపేందర్ విద్యార్థులకు సూచించారు. సోమవారం పాపన్నపేట జడ్పీహెచ్ఎస్‌లో సొంత నిధులతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంపాదించుకున్న ఆస్తుల్లో ఎంతో కొంత సమాజ సేవకు వినియోగించాలన్నారు. ఈ గ్రంథాలయాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. కేవలం పత్రికలు, పుస్తకాలు చదవడమే కాకుండా సైన్స్ పరంగా తన మిత్రులతో కలిసి అమెరికా నుంచి సైన్స్ క్లాసులు తీసుకోవాలన్న యోచనతో స్క్రీన్ ఏర్పాటు చేశానన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రతాప్‌రెడ్డి, హెచ్ఎం మహేశ్వర్, పాఠశాల చైర్మన్ భవాని, జిల్లా కబడ్డీఅసోసియేషన్ అధ్యక్షుడు మధుసుదన్‌రెడ్డి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

శివ్వంపేటలో..

చేగుంటలో..

శివ్వంపేట, జనవరి 27: మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ముండ్రాతి లచ్చయ్యకు రూ.37,500, కర్రె లింగంకు రూ.37,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో బీఆర్ఎస్ నాయకులు చింతస్వామి, నాయిని దామోదర్‌రెడ్డి అందజేశారు. పిల్లి శివకుమార్, బబ్బురి వెంటేశ్, చింత మధు, సంద్ర సత్యనారాయణ, పిల్లి కృష్ణ, బుర్ర పోచాగౌడ్, శ్రీధర్‌గౌడ్ ఉన్నారు.

చేగుంటలో..

చేగుంట, జనవరి 27: నార్సింగికి చెందిన నాలుగు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలరాం బాబు, మాజీ జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి అందజేశారు.

సేవలే ఎల్లప్పుడూ గుర్తుంటాయి

- పదవి లేకున్నా ప్రజలకు సేవ చేయాలి
- నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, ఎంపీ రఘునందన్‌రావు

శివ్వంపేట, జనవరి 27: ప్రజాప్రతినిధులు పదవుల్లేకున్నా ప్రజలకు సేవ చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. సోమవారం సాయికృష్ణగార్డెన్‌లో నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గం పదవీ విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ మనం చేసే సేవలు ప్రజల్లో ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయన్నారు. పాలకవర్గం పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. నర్సాపూర్ అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలో ఎఫ్‌డీఎస్ కింద రూ.40కోట్లు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ నిధులు నిలిపేసిందని గుర్తుచేశారు. మళ్లీ నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉండి నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి మెదక్ వరకు 765 డీ రోడ్డును నాలుగు లేన్లతో డివైడర్లు ఏర్పాటు చేస్తామన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు మరో అంబులెన్స్ మంజూరు చేయనున్నట్టు తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా నర్సాపూర్‌కు రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. అంతకుముందు మున్సిపల్ పాలవకర్గం వారి అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, పాలక

శివ్వంపేట: నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, ఎంపీ రఘునందన్‌రావు

వర్గాన్ని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, మేనేజర్ మధుసూదన్, మల్లేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, సత్యంగౌడ్, రమేశ్‌యాదవ్, అంజిగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నయూమోద్దిన్, మాజీ కౌన్సిలర్లు లతారమేశ్‌యాదవ్, ఇస్రత్ సిద్దిక్, ఎరుకలి యాదగిరి, సంగసాని సురేశ్, గొల్ల రుక్మమ్మ రాంచందర్, సునీత బాల్‌రెడ్డి, బుచ్చేశ్‌యాదవ్, గోడ రాజేందర్, లక్ష్మీనగేశ్, సరితాఆంజనేయులు, లలితాభిక్షపతి, సిబ్బంది ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

కొల్చారం, జనవరి 27: ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారంలో నూతన అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మొదటగా నాయకులతో కలిసి కిష్టాపూర్ గ్రామాన్ని సందర్శించారు. కిష్టాపూర్ మాజీ

కొల్చారంలో జెండా ఊపి అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

సర్పంచ్ గోదావరి ఆధ్వర్యంలో రూ. 4లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. గ్రామంలో అనారోగ్య బాధితులైన పసుల నవీన, అచ్చం శ్రీనివాస్‌లకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. మాజీ సర్పంచ్ గోదావరి పాఠశాల విద్యార్థులకు నీళ్ల బాటల్, గ్లాసులను ఎమ్మెల్యే ద్వారా పంపిణీ చేశారు. కొల్చారంలోని పీహెచ్‌సీని సందర్శించి, అంబూలెన్స్‌ను ప్రారంభించారు. వైద్య సేవలు, మందులు, సిబ్బంది వివరాలను డాక్టర్ రమేశ్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా మంత్రిని అడగగానే కొల్చారం, వెల్దుర్తి మండలాలకు రెండు అంబులెన్స్‌లు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ గఫర్ మియా, ఆర్ఐ ప్రభాకర్, ఎంపీహెచ్ ఈవో మదన్‌మోహన్, పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, కరెంటు రాజా గౌడ్, సాయబాబ గౌడ్, సీహెచ్ కృష్ణ, వై.కృష్ణ, చెన్నయ్య, చిన్న రాములు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ ప్రాక్టికల్స్ నిర్వహించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 27: ఇంటర్ ప్రాక్టికల్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యాశాఖాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ నగేశ్, ఇంటర్ నోడల్ అధికారి మాధవి, డీఆర్డీవో శ్రీనివాస్‌రావు, జడ్పీ సీఈవో ఎల్లయ్య, అధికారులతో కలిసి జనరల్, ఒకేషనల్ విద్యార్థుల ప్రాక్టికల్స్ పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు నాలుగు విడతల్లో నిర్వహించే ప్రాక్టికల్స్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మొత్తం 12,484 మంది విద్యార్థుల్లో ప్రథమ సంవత్సరంలో 6,066 మంది, ద్వితీయ సంవత్సరంలో 6,418 మంది హాజరు కానున్నారన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రాక్టికల్స్‌కు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వీటిని ఇంటర్ బోర్డు అధికారులు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

పది, ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం పెంచాలి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 27: జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు పటిష్ట ప్రణాళిక విధానం అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యాశాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై దృష్టి సారించి, పరీక్షల సమయంలో పాఠశాలలు, కళాశాలలకు పంపాలని సూచించారు. పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు.

సమర్థవంతంగా బేటీ బచావో.. బేటీ పడావో

బేటీ బచావో.. బేటీ పడావో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

- కలెక్టర్ రాల్‌రాజ్

మెదక్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): బేటీ బచావో –బేటీ పడావో కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతున్నదని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశాల్లో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో మిషన్ శక్తి మహిళా సాధికారిత కేంద్రం బేటీ బచావో బేటీ పడావో 10వ దశాబ్ది ఉత్సవాల్లో పోస్టర్‌ను కలెక్టర్ అదనపు కలెక్టర్ నగేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలిక విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని, మహిళా సాధికారత దిశగా కృషి చేయాలన్నారు.

ఆర్థిక పురోగతి దిశగా కృషి చేయాలి

వన్ డిస్ట్రిక్ట్– వన్ ప్రొడక్ట్ జిల్లాలో ఎగుమతి అవకాశాలను పెంపొందించే ప్రయత్నంలో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ నిర్వహించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ హైదరాబాద్ శైలజ, డీడీ సుధీర్ పాల్, జీఎం ఇండస్ట్రీ ప్రకాశ్‌రావు పాల్గొన్నారు. జిల్లాకు సంబంధించిన డిస్ట్రిక్ట్ ఎక్స్ పోర్ట్ యాక్షన్ ప్లాన్ (డీఈఏపీ)ను ఆమోదించడంపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో పౌల్ట్రీ రంగం, ఉద్యానవన, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖల, డీఆర్డీవో ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి, ఎగుమతి సామర్థ్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారిని హైమావతి, డీఎంఅండ్ హెచ్‌వో శ్రీరామ్, డీఈవో రాధాకిషన్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డీపీవో యాదయ్య పాల్గొన్నారు

చండూర్ లిఫ్ట్‌కు మరమ్మతులు చేయాలి

కౌడిపల్లిలో ఇరిగేషన్ డీఈ జగన్నాథంకు వినతి పత్రం అందజేస్తున్న చండూర్ రైతులు

చండూర్ ఎత్తిపోతల ప్రాజెక్టు(లిఫ్ట్)ను కప్పేసిన ముళ్లపొదలు

చిలిపిచెడ్, జనవరి 27: మండలంలోని చండూర్ లిఫ్ట్‌కు మరమ్మతులు చేయాలని కౌడిపల్లిలో ఇరిగేషన్ డీఈ జగన్నాథంకు రైతులు సోమవారం వినతి పత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ చండూర్ గ్రామ లిఫ్ట్ కింద 800 ఎకరాల సాగు భూమి ఉన్నదని, బోర్లలో నీరు లేక పంటలు పండించడం లేదని తెలిపారు. ఈ లిఫ్ట్ మరమ్మతులకు నోచుకోవడం లేదన్నారు. లిఫ్ట్‌కు వెళ్లి రోడ్డు, ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. లిఫ్ట్ పూర్తిగా పిచ్చిమొక్కలు, ముళ్లు పొదలతో కప్పేసి ఉన్నదన్నారు. త్వరంగా లిఫ్ట్ పనులు ప్రారంభించి పంటలు కాపాడాలని కోరారు. రైతులు శేషాద్రి, నర్సింహులు, విష్ణు ఉన్నారు.

అదనపు కలెక్టర్ నగేశ్‌కు అందజేసిన వినతి పత్రం అందజేస్తున్న బచ్చురాజ్‌పల్లి, జెడ్చెరువు తండావాసులు

నందిగామ పీఏసీఎస్‌లో చేర్చాలి

నిజాంపేట, జనవరి 27: నందిగామ పీఏసీఎస్‌లో బచ్చురాజ్‌పల్లి, జెడ్చెరువును చేర్చాలని తండావాసులు అదనపు కలెక్టర్ నగేశ్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. కేవలం 2 కి.మీ. దూరంలో ఉన్న నందిగామ పీఏసీఎస్‌లో వీటిని చేర్చడంతో స్థానిక రైతులు అన్ని రకాలుగా లబ్ధి పొందుతారని మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ తెలిపారు. అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో తండా వాసులు నరేందర్‌నాయక్, రాజునాయక్, ధనరాజ్‌నాయక్, బాబునాయక్, భాస్కర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

మండలస్థాయి ఆటలపోటీలు ప్రారంభం

రామాయంపేట, జనవరి 27: రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయి క్రీడాపోటీలను ప్రిన్సిపాల్ హిమజ్యోతి, యువజ్యోతి క్లబ్ నిర్వాహకుడు బొంతల సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ ఆటల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందజేయనున్నారు. పాల్గొనే వారు ముందుగా దరఖాస్తులు అందివ్వాలన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రిన్సిపాల్

మున్సిపాలిటీల్లో ప్రత్యేక పాలన

- మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు
- స్పెషల్ ఆఫీసర్‌గా అదనపు కలెక్టర్

అదనపు కలెక్టర్ నగేశ్

మెదక్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): మున్సిపాలిటీల పాలక మండలి గడువు ఆదివారంతో ముగిసింది. మున్సిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జిల్లాలో మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట మున్సిపాలిటీల స్పెషల్ ఆఫీసర్‌గా ఇన్‌చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నగేశ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఎన్నికలు జరిగి నూతన పాలకవర్గం కొలువుదీరే వరకు ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనున్నది.

ఇప్పటికే గ్రామాల్లో కొనసాగుతున్న స్పెషల్ పాలన

గ్రామాల్లో ఏడాది క్రితం సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగా స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతున్నది. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, హెచ్ఎంలు, ఎంపీవోలకు బాధ్యతలు అప్పగించారు. సర్పంచ్‌లకు ఉన్న అధికారాలన్నీ వారికి ఇవ్వడంతో పాలన సాగుతోంది. అయితే గ్రామ పంచాయతీల్లో నిధులు విడుదల కాక పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాలుగైదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో పూట గడవడం కష్టంగా మారుతోందని వారు పేర్కొంటున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి పనులు చేస్తున్నామని చెబుతున్నారు. సర్పంచ్ ఎన్నికలు జరిగే తమ సమస్యలు తీరుతాయంటున్నారు. ఇకపోతే మున్సిపాలిటీల్లో కూడా ఎన్నికలు జరిగి పాలకమండలి ఏర్పాటయ్యే వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగనున్నది.

సహకార నిధి డిపాజిట్లపై అవగాహన

చేగుంట, జనవరి 27: డీసీసీబీ చేగుంట శాఖ ఆధ్వర్యంలో డిపాజిట్ సేకరణ కార్యక్రమాన్ని బ్యాంకు మేనేజర్ శశికాంత్‌రెడ్డి సోమవారం చేపట్టారు. చేగుంట, కర్నాల్‌పల్లి తదితర గ్రామాల్లో సహకార డిపాజిట్ సేకరణలో భాగంగా సిబ్బందికి చేగుంట సొసైటీలో మేనేజర్ శశికాంత్‌రెడ్డి అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్, చైర్మన్ బోనగిరి బాగులు, డైరెక్టర్లు రాములు, అయిత రఘురాములు, మోహన్, సత్యనారాయణ, చిన్న రాజయ్య, పెద్ద రాజయ్య, యాదమ్మ, కుమార్, రమేశ్ తదితరులున్నారు.

అప్పు కిందికి నకిలీ బంగారం ఇచ్చి మోసం

కౌడిపల్లి, జనవరి 27: అప్పు తీర్చాలని నిలదీయగా నకిలీ బంగారం ఇచ్చి మోసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు చేసిన ఘటన సోమవారం కౌడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. ఉదారామ్ ఏడాదికి క్రితం మేడ్చెల్ జిల్లా కుత్బుల్లాపూర్ వివేకానంద కాలనీకి చెందిన సునీల్ చౌదరి, చోహాల్ రాఖేశ్, కౌడిపల్లికి చెందిన ఉదారామ్ దగ్గర రూ.20వేలు అప్పుగా తీసుకున్నారు. ఆ డబ్బులు తీర్చాలని అడగగా తమ వద్ద డబ్బుల్లేవని, 3 తులాల బంగారం బ్రాస్‌లెట్ ఉన్నదని, దాన్ని తీసుకుని నువ్వు ఇచ్చిన అప్పుపోను మిగిలిన డబ్బులు తిరిగి ఇవ్వమని తెలిపారు. దీంతో ఆ బంగారాన్ని రాందేవ్ గోల్డ్ దుకాణం వద్దకు తీసుకెళ్లి చూపించగా, అది నకిలీ బంగారం అని తేలింది. దీంతో నకిలీ బంగారాన్ని చూపి మోసం చేసిన వ్యక్తులపై బాధితుడు కౌడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

చేగుంట, జనవరి 27: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ ఆధ్వర్యంలో చేగుంట డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు గజగట్ల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా రామకృష్ణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు స్వప్న, సౌజన్య, మండల కోర్డినేటర్ మధుసూదన్ ఉన్నారు.

పాపన్నపేటలో..

పాపన్నపేట, జనవరి 27: పాత పింఛన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని కోరుతూ పీఆర్టీయూ నాయకులు తహసీల్దార్ సతీశ్‌కు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు, సురేశ్, అసోసియేట్ అధ్యక్షుడు అంజనాచారి, కార్యదర్శి జనార్దన్, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దిరాములు వినతి పత్రం అందజేశారు.

ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో మహిళ మృతి

మృతి చెందిన మహిళ

రామాయంపేట, జనవరి 27: గుండెపోటుతో ఆర్టీసీ బస్సులో ఓ మహిళ మృతిచెందిన ఘటన రామాయంపేట జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగింది. కుటుంబీకుల వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన రుక్మిణి మెదక్ మండలం జక్రాన్‌పల్లి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నది. మార్గమధ్యలో రామాయంపేట శివారులో రుక్మిణికి గుండెపోటు వచ్చింది. వెంటనే డ్రైవర్, కండక్టర్ 108 అంబులెన్సుకు ఫోన్ చేసి సమాచారం చేరవేశారు. వెంటనే బైపాస్‌కు చేరుకున్న అంబులెన్సు సిబ్బంది రుక్మిణికి చికిత్సలు చేస్తూ రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సీపీఆర్ చేస్తుండగానే ప్రాణాలు వదిలినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు స్వగ్రామం జక్రాన్‌పల్లికి మృతదేహాన్ని తీసుకెళ్లి పోయారు.

కామారెడ్డిలో రామాయంపేట వాసి దుర్మరణం

రామాయంపేట, జనవరి 27: రామాయంపేటకు చెందిన మతిస్థితిమితం లేని వ్యక్తి కామారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున జరిగింది. కుటుంబీకుల వివరాల ప్రకారం.. రామా యంపేటకు చెందిన నక్క శంకర్(53) కొన్ని రోజులుగా మతిస్థితిమితం లేక తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఉదయం కామారెడ్డి జిల్లా శివారు ప్రాంతంలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో శంకర్ అక్కడికక్కడే మృతిచెందాడు. కామారెడ్డి పోలీసుల ద్వారా విషయం తెలుసుకున్న కుటుంబీకులు మృతదేహం వద్దకు వెళ్లి బోరున విలపించారు. కామారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

వడ్డె ర